# 7

# నిత్యజీవం యొక్క నిశ్చయత

ఏదైనా ఒక విషయం మీకు తెలియనపుడెప్పుడైనా విసుగు చెందినాడా? కొన్ని సార్లు మనం రోగానికి గురైనప్పుడు అసలాజబ్బు ఏంటో అని డాక్టర్ గారు నిర్ధారించేవరకు మనం ఎంత హైరానా పడిపోతామో చెప్పలేం. ఒక రోజున నీవు రోడ్డున పడ్డావు; ఎక్కడికో వెళ్ళాలనుకున్నావు; ఆ గమ్యం ఏంటో తెలియదు తెలియడంలేదు కూడా; అక్కడికి ఎలా వెళ్ళాలో కూడ తెలియదు; ఇలాంటి స్థితిలో నీవెప్పుడైన యిరుక్కున్నావా? నీవు పరీక్ష వ్రాసేట పుడు జవాబు తెలియక తికమకపడిన పరిస్థితిల్లోని అనుభవం నీకుందా?

అదే రీతిగా మతసంబంధమైన విషయాలలో కూడా ఏది సత్యమో ఏది అసత్యమో అన్న విషయం తెలియక ఎంతో నిరుత్సాహపడిన సందర్భాలు ఒకరికి ఎదురై యుండవచ్చు యోహాను కూడా తన 1 యోహాను పత్రికలో అలాంటి క్రైస్తవులకే వ్రాస్తున్నాడు. వారికి బోధంచబడిన విషయాలు అవి సరైన వాస్తవాలా? వాస్తవాలు కాదా? అన్న విషయాలు నిర్దిష్టంగా నిర్ధారించుకొనే పరిస్థితిలో వున్నవారే. వారికందిన సందేశం సంక్షిప్తంగా చెప్పాలంటే, "యేసు క్రీస్తు దేవుని కుమారుడు అని మీరు ఎరుగుదురు. మీరు మీ పాపాలపై తప్పకా విజయాన్ని పొందగలరు అన్న సంగతులు మీకు తెలియును కదా!"

ఇక్కడ "వాస్తవాల స్వరసమ్మేళనం" అనే అంశం యింకా మున్ముందుకు కొనసాగేకొద్ది చిట్టచివరికి అధ్యాయంలో మనం యిలా చదువుతాం, "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు *మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు* నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1 యోహాను 5:13; నొక్కి చెప్పింది నాది).[1] "నిత్య జీవం యొక్క నిశ్చయత" అనేది ఒక గొప్ప వాస్తవం సుమా! యోహాను రోజులలో ఆ పాఠకులకు ఆ సందేశం అవసరమైయున్నది, అది మనకు కూడ తప్పక అవసరమే.

## ఒక సమస్య

### అప్పుడున్న సమస్య

పరలోకంలో బహుమానాలు నిశ్చయమనే విషయాన్ని యోహాను తన పాఠకులకు తెలియచేయుట అవసరమైనది. ఎందుకంటే నాస్టిక్ అనే తప్పుడు బోధకులు వారేమని నమ్ముతున్నారో ఆ నమ్మకాలను వీరి మీద రుద్ది వీరిని మభ్యపెట్టినారు కాబట్టి బోధకులు "అంతా తెలిసినవారమని" విశేషమైన జ్ఞానముగల క్రైస్తవులం అంటూ గొప్పలు చెప్పుకొనేవారు. ఈ రోజున మనం వారిని "అంతా తెలిసినవారు" అంటూ సంబోధించవచ్చు. మాకే విశేషమైన జ్ఞానం ఉందని కోతలు కోసే వీరి బోధ ఎలాంటిదంటే యేసు క్రీస్తు నిజంగా శరీరం దాల్చి (రక్తమాంసములో) రాలేదు అందుచేత పాపములో కొనసాగువానికి దేవునికి మధ్యవున్న బాంధవ్యానికి ఎలాంటి భంగపాటు కలుగదు అన్నట్లు వారి సందేశం ఉంది.

మాకేదో అశేషమైన విశేషమైన జ్ఞానం వున్నదంటూ మేమేగొప్ప అంటూ నటించే విధానం

క్రైస్తవులను అనగా ఎవరికైతే యోహాను ఈ పత్రిక వ్రాస్తున్నాడో వారిని ఎంతో తక్కువ చేసి కించపరచినట్లుగా వారు భావించినట్లు జరుగుతుంది. "మనకు నేర్పబడినది అసలు సత్యమేనా?" అంటూ వారు ఆశ్చర్య పోతున్నారు. అలాంటప్పుడు "అసలైన సత్యాన్ని మనం ఎలా తెలుసుకోగలం?" అంటూ వ్రాస్తున్నారు; "వారికి బోధలు చేసే బోధకులు నిజంగా దేవునినుండి వచ్చిన వారేనా?" అని ఎలా తెలుసుకోగలరు. మరి యేసును గురించి వారు చేసే బోధలు సత్యమేనా. వాటిని ఎలా స్పష్టంగా నమ్మాలి అన్న విషయాన్ని వారు నిశ్చయంగా తెలుసుకోవాలని తాపత్రయ పడుచున్నారు. అసలు పరలోకానికి మేం వెళ్ళగలమా అన్న నిశ్చయతకోసం వారెంతో ఉబలాట పడుచున్నారు ఈలాంటి వాటినిమిత్తం జవాబు చెప్పటానికి యోహాను వ్రాయటనికి పూనుకున్నాడు.

**ఇప్పుడొక సమస్య**

ఆనాటి క్రైస్తవులు ఆ అబద్ధ బోధకుల బెడద పడలేక ఎలా వారికున్న విశ్వాసాన్నే శంఖించుకునేంతగా తయారయ్యారో అలాగే ఈరోజు కూడ క్రైస్తవ లోకం అదే సమస్య ఎదుర్కొనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ దినాల్లో శాస్త్రీయతను తర్కాన్ని ఆరాధించే నమ్మశక్యంకాని లోకంలో మనం జీవిస్తున్నాము. ఈ రోజుల్లో గొప్ప గొప్ప జ్ఞానవంతులు మేధావులు, మరియు విద్యావంతులనబడినవారు సైతం, దేవుని నమ్మవద్దు, యేసును నమ్మవద్దు అని అందరికి చెబుతూ కూడ యింకా వారు గొప్ప మేధావులుగా విజ్ఞానవంతులుగానే ఆధునిక సమాజంలో చెలామణి అవుతున్నారు. అలాంటప్పుడు, "మనం నమ్మినది నిశ్చయమని ఎలా ఎరుగుదుము?"

బహుశా మనందరికీ ఇదే ప్రశ్న తలెత్తివుండవచ్చు. అదేమంటే "నిత్యజీవితాన్ని గూర్చిన నిశ్చయత మనం మెలా కలిగియుండాలి?" అని. ఒక క్రైస్తవుడు కృపనుండి తప్పిపోయి శాశ్వతంగా నశించిపోవడం సాధ్యమన్నదాన్ని వాస్తవంగా బోధించియున్నాము.[2] మనలోని అనేక సభ్యులు వారి నిత్య రక్షణను గూర్చిన కొంత వ్యాకులతో ఉండునట్టుగా దాన్ని మనం ఖచ్చితంగా బోధించాం. యోహాను ఈ విధంగా అంటున్నాడు, "మీరు నిత్య జీవము గలవారని *ఎరుగుదురు*" (నొక్కి చెప్పింది నాది). అందుకు మనము "నిజముగా? అంత నిశ్చయత ఉన్నదా?" అని ప్రత్యుత్తరం ఇవ్వవచ్చు.

## సమస్యకు పరిష్కారము

ఆనాటి అనిశ్చిత సమస్యకు, పరిష్కారము ఏమిటి? అదే పరిష్కారము ఈ రోజున మన సమస్యను తీర్చుతుంది.

**మీరు తెలుసుకోవచ్చు**

*ఆనాటి పరిష్కారము.* చదువరులు కొన్నింటిని ఎరుగుదురు అనేది అనిశ్చిత సమస్యకు పరిష్కారమని యోహాను నొక్కి చెప్పాడు. తన పాఠకులు తెలుసుకోగలరని నిరీక్షిస్తున్నాడు – ఏదో అవి సత్యాలైవుంటాయని ఊహించుకోవడం కాదు కాని అవి నిజమైన సత్యాలని వారు *గ్రహించాలని* అతని ఉద్దేశమై ఉన్నది. అలాంటి మతపరమైన వాస్తవాలను మనం తెలుసుకొనేరీతిగా, ఈ క్రింద ఉదహరించబడినాయి:

2:3 – మనం దేవున్ని ఎరిగియున్నామని తెలిసికొందుము. (2:13ఎ, 14; 4:7, 8 చూడు.)

2:5 – మనం దేవునియందు ఉన్నామని తెలిసుకొందుము.

2:21; 4:2, 6 – మనము సత్యమును ఎరుగుదుము మరియు సత్య అసత్యముల మధ్య తేడాను గుర్తించగలం.

3:1 – మనము దేవుని పిల్లలమని ఎరుగుదుము.[3]

3:2 – ఆయన ప్రత్యక్షమైనప్పుడు "మనము ఆయనను పోలియుందుమనే" సంగతిని ఎరుగుదుము.

3:5 – "పాపములను తీసివేయుటకై" ఆయన ప్రత్యక్షమాయెనని ఎరుగుదుము.

3:14 – మనం "మరణంలో నుండి జీవంలోనికి దాటి ఉన్నామని" ఎరుగుదుము.

3:16 – "ఆయన మన కొరకు తన ప్రాణాన్ని అర్పించివున్నాడని" ఎరుగుదుము.

3:24 – మనకు ఆత్మ ప్రసాదించబడిందని ఎరుగుదుము. (4:13 కూడ చూడు.)

4:13 – మనము దేవునియందు నిలిచియున్నామనియు తండ్రితో సహవాసం కలిగియున్నామనియు ఎరుగుదుము. (5:19 కూడ చూడు.)

4:16 – "మనయెడల దేవునికి ఉన్న ప్రేమను" అంటే, దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని ఎరుగుదుము!

5:13 – మనం నిత్యజీవం కల్గివున్నామని ఎరుగుదుము.

5:14, 15 – మన ప్రార్థనలు ఆలకించబడియున్నాయని ఎరుగుదుము.

5:20 – "మనము సత్యవంతుడైనవానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమును అనుగ్రహించియున్నాడని ఎరుగుదుము."

కొంత మంది బోధకుల గురించి యోహాను ప్రస్తావిస్తూ వారు ముఖ్యముగా మోసగాళ్ళని అంత్యక్రీస్తులని వారి యొక్క బోధలు తన పాఠకుల జ్ఞానమునకు కలుపకూడదని తెల్పుతున్నాడు. ఈ సహోదరులకు అసత్యం ముందుగా తెలియును "వాస్తవానికి వారికి ప్రత్యేకంగా ఎవరు చెప్పే పని లేదు" (1 యోహాను 2:20, 27). అందువల్ల ఆనాటి తొలి జ్ఞాన తత్వవాదులు "అంతా ఎరిగినవారు" కారు; కాని యోహాను చెప్పిన రీతిగా క్రైస్తవులే "అన్ని ఎరిగినవారు." మేము సమస్తమును ఎరిగియున్నామని నటించేవారికంటే క్రైస్తవులు అధికంగా ఎరుగుదురు. వారికి సత్యం తెలుసు అందువల్ల వారు ఈ అబద్ధ బోధకులతో ఇలా అనవచ్చు, మేము "దేనిని నమ్మినామో అది మాకు బాగా తెలుసు అది సత్యమని ఇంకా స్పష్టంగా తెలుసు మీ మాటలు వినడానికి మాకేంపట్టింది వెళ్ళిపోండి అని గట్టిగా హెచ్చరించవచ్చు!"

బహుశ మనము యోహాను పాఠకులు ఎదుర్కొన్న సమస్యను ఎదుర్కొనక పోయివుండవచ్చు. మనం మన సమాజంలో యేసు నిజంగా శారీరకంగా రాలేదు అంటూ సందేహించు వారు బహుశ బోధించి వుండకపోవచ్చు. ఏదేమయినప్పటికి, యోహాను పాఠకులను ఎలా గద్దించారో ఆ గద్దింపు మనకు కూడ కావాలి. కొన్ని సార్లు మన సంఘములోనికి కొందరు ప్రసంగికులు వచ్చి ఏదో మనకు తెలియని క్రొత్త ప్రత్యక్షతను గురించి, వారు ఏదో లోతైన సత్యాన్ని ఇంతవరకు ఎవరు కనిపెట్టని విషయాలను నేర్చుకొన్నామని చెప్పుకోవచ్చు. అలాంటిది

కనుక సంబంధించినట్టయితే, మనం ఏమి నేర్చుకున్నామో వెంటనే గుర్తుంచుకొనవలసినదిగా కోరబడుచున్నాము సుమా! ఏ సత్యాలైతే దేవుని వాక్యములో నేర్చుకున్నామో ఆ సత్యాలు శాశ్వతంగా గొప్ప బయల్పాటుగా నిలిచిపోతాయి సుమా! అందువల్ల ఏ బోధకుడు వచ్చి బోధించినా, వారి బోధలు 2000 సంవత్సరాల క్రితం వెలువడిన సత్యాలకు సమానంగా ఉన్నాయా లేదా అని పరీక్షించాలి – మాకు ప్రత్యేకమైన జ్ఞానం వున్నదంటూ, సత్యమంతా మాకు తెలుసు అన్నట్లు గొప్పలు చెప్పుకొనే వారి వలలో పడకుండా జాగ్రత వహించుదుము గాక.

*ఇప్పుడు దాని పరిష్కారం.* క్రైస్తవులకు ఈ రోజున సమస్యలు పరిష్కరించు జ్ఞానం అనునది యోహాను 1 యోహాను 5:13లో తెలిపిన జ్ఞానమైయుంది: "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను." మనము నిత్యజీవము గలవారము అనే సంగతి నిజంగా ఎరిగివున్నామా?

అనేకులు ఈ వాక్య భాగాన్ని తప్పుగా భావించి దీన్ని తప్పుడు బోధని నిర్ధారించు కుంటారు. ఇప్పుడు మనకున్న దాని గురించే – అనగా వర్తమానకాలంలోని – నిత్యజీవాన్ని గురించి మాత్రమే యోహాను మాట్లాడుతున్నాడని అంటారు. ఆ జీవితం గనుక నిత్యజీవితం అయితే, అలాంటప్పుడు దానిని ఎలాగు పోగొట్టుకొంటాం?

కొందరు ఈ వాక్యం బోధించువాటిని త్రోసివేస్తూ ప్రత్యుత్తరం యిస్తారు. ఇప్పుడు మేము నిత్యజీవం కలిగియున్న సంగతి ఎరుగమని వారు అంటారు. మనం రక్షణను పోగొట్టుకొందుము గనుక మన పరలోక నివాసం అనిశ్చయం అని వారి ఆలోచన మరియు "భళా, నమ్మకమైన మంచి దాసుడని" సంతోషకరమైన మాటను వినినప్పుడే మనకు పరలోకంలో స్థలం వున్నదని నమ్ముతాము అని వారంటారు. మనం పాపం చేసినయెడల, పాపము విషయమై మారుమనస్సు పొంది, ఒప్పుకునేంత వరకు మనం నరకంవైపు నడుస్తున్నామని ఎరుగుదుము గనుక అనిశ్చయతత క్రైస్తవులైనవారిని నమ్మకంగా ఉండుటకు ప్రేరేపించునని వారి దృక్పథం.

ఈ రెండు వ్యాఖ్యానాలు సరియైనవి కావు.

ఒక విధముగా, మనం మన రక్షణను పోగొట్టుకొను అవకాశం ఉందని క్రొత్త నిబంధన బోధిస్తుంది; కావున నిత్య జీవమును పోగొట్టుకొనవచ్చు. "నిత్యజీవం" అనేది క్రీస్తుతో ముడిపడివున్న జీవిత లక్షణాన్ని ప్రస్తావిస్తూ, అది ఆయనతో మనం ఈ లోకంలో పంచుకుంటాము మరియు ఈ లోకాన్ని విడిచిపెట్టివెళ్ళేటప్పుడు కూడా అది అంతంలేని నిత్యజీవంగా నిలిచిపోతుంది.[4] ఒకవేళ క్రీస్తు నుండే మనం వేరైనచో మనం ఆ నిత్య జీవాన్ని పోగొట్టుకుంటాము ఎటువంటి నిరీక్షణ లేకుండా ఈ నిత్యజీవాన్ని నిత్యంగా పొందలేమన్న స్థితికి దిగజారిపోతాం.

మరో విధముగా గ్రహించగల్గినట్టయితే, క్రైస్తవులముగా, మనకు కావలసిన నిరీ క్షణేమనగా, క్రీస్తుతో కూడ మనకున్న జీవితం మన జీవన విధానం యితరులతో వారు అనుభవానికి విభిన్నంగా ఉందన్న విషయమే. అంతేగాక, ఈ లోకాన్ని విడిచిపెట్టిన తరువాత కూడ ఈ నిత్యజీవాన్ని మనం అనుభవిస్తూనే ఉంటాము అన్న స్థిరమైన నిరీక్షణ. మనం రాత్రుల్లో నిద్రకు పండుకొనేముందు దేవుని కృప ద్వార నిజంగా మనం రక్షింపబడుచునే

యున్నామా అంటూ ఆశ్చర్యపడనవసరం లేదు. మనం మరలా ఉదయాన్నే లేచి ఈ రోజున నేను ఒకవేళ మరణిస్తానా, పరలోకానికి వెళ్ళతానా అంటూ కలవరంచెందే అవసరం లేదు. మనం రక్షింపబడినామన్న విషయాన్ని ఎంతో నిశ్చయతను ఎరిగివుండచ్చు, మనము రక్షింప బడినామన్న విషయాన్ని ఎంతో నిశ్చయతతో ఎరిగియుండవచ్చు, మనము రక్షింపబడినాము, రక్షించబడుతూవున్నాము, అప్పుడు రక్షించబడతాము కూడా! 1 యోహాను 5:13లోని సత్యం చెరగని మన మనసుల్లో వేయబడియుండాలని అర్థం: "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను." మనకు నిత్యజీవము ఉన్నదన్న విషయాన్ని తెల్సుకోగలం సుమా!

**ఎవరు తెల్సుకోగలరు?**

ఎలాగైతేనేం యింకా ఏదో ఎక్కువ చెప్పవలసివున్నది. మనం చదివినరీతిగా, "మీరు నిత్యజీవం కలిగియున్నారని తెల్సుకొనునట్లు" ఇక్కడ "మీరు" అంటూ ఈ చెప్పబడ్డ వాక్యంలోని వీరెవరు? అతనికి గాని, ఆమెకు గాని నిత్యజీవం వున్నదని తెల్సుకొనేదెవరు? చాలావరకు గమనించినట్టైతే, 1 యోహానులో చెప్పబడింది ఈ ప్రశ్న గురించే. క్రీస్తులోని ఆశీర్వాదాలు వారు పొందవచ్చునన్న సంగతి అతని పాఠకులు తెలుసుకోవాలంటూ యోహాను అభిలాషించాడు, అంతే గాక వారు దానికి పాత్రులుగా అదే విధంగా జీవించాలని కూడ కోరియున్నాడు. ఈ పత్రికలోని ఐదవ అధ్యాయంలోని ఆ నిత్యజీవాన్ని పొందనర్హులెవరో వారిని గుర్తించుచున్నాడు. 1 యోహాను 5వ అధ్యాయాన్ని చదవండి:

> యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవునిమూలముగా పుట్టియున్నాడు. పుట్టించినవానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును. మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దానివలననే యెరుగుదుము. మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు. దేవుని మూలముగా పుట్టినవారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప లోకమును జయించువాడు మరి ఎవడు? నీళ్ల ద్వారాను రక్తముద్వారాను వచ్చినవాడు ఈయనే, అనగా యేసు క్రీస్తే. ఈయన నీళ్లతో మాత్రమే గాక నీళ్లతోను రక్తముతోను వచ్చెను. **ఆత్మ** సత్యము గనుక సాక్షమిచ్చువాడు **ఆత్మయే**. సాక్షమిచ్చువారు ముగ్గురు, అనగా **ఆత్మయు**, నీళ్లును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించి యున్నారు మనము మనుష్యుల సాక్ష్యము అంగీకరించుచున్నాము గదా! దేవుని సాక్ష్యము మరి బలమైనది. దేవుని సాక్ష్మము ఆయన తన కుమారుని గూర్చి యిచ్చినదే.
>
> దేవుని కుమారునియందు విశ్వాసముంచువాడు తనలోనే ఈ సాక్ష్యము కలిగియున్నాడు; దేవుని నమ్మనివాడు ఆయన తన కుమారుని గూర్చి యిచ్చిన సాక్ష్యమును నమ్మలేదు గనుక అతడు దేవుని అబద్ధికునిగా చేసినవాడే. ఆ సాక్ష్యమేమనగా – దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారునియందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే.
>
> దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఆయననుబట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని

మనమెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదము. తన సహోదరుడు మరణకరము కాని పాపము చేయగా ఎవడైనను చూచినయెడల అతడు వేడుకొనును; అతనిబట్టి దేవుడు మరణకరము కాని పాపము చేసినవారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు. అట్టిదానిగూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుట లేదు. సకల దుర్నీతియు పాపము; అయితే మరణకరముకాని పాపముకలదు.

దేవుని మూలముగా పుట్టియున్నవాడెవడును పాపము చేయడని యెరుగుదము. దేవునిమూలముగా పుట్టినవాడు తన్ను భద్రముచేసికొనును గనుక దుష్టుడు వాని ముట్టడు. మనము దేవుని సంబంధులమనియు, లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము. మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని యెరుగుదము. మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తునందున్నవారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు. చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి.

ఈ వాక్యభాగంలో (6–11 వచనాలు) యేసు దైవత్వానికి సాక్ష్యములను యోహాను తన పాఠకులకు జ్ఞాపకం చేయుటకు ఉద్దేశించి వ్రాసాడు. అందులో మరొక భాగం (14–17 వచనాలు) ప్రార్థనకు వచ్చే జవాబులను గూర్చిన వాగ్దానం అనుగ్రహించబడింది. చివరి వచనాలు (18–21 వచనాలు). ఈ పత్రిక అంతటికి సంక్షిప్త ప్రతిపాదనగా నిలుస్తుంది.[5] ఈ యొక్క అధ్యాయంలో నిత్య జీవంయొక్క నిశ్చయత ఎవరికి ఉన్నదో మనం కనిపెట్టు రీతిగా వివరాలున్నాయి.

(1) *ఎవరికైతే రక్షణ నిశ్చయత ఉన్నదో వారు "దేవుని మూలముగా పుట్టినవారు"* (5:1, 4). మొదటి యోహాను పత్రిక నూతనంగా క్రైస్తవులుగా మారిన వారికి వ్రాయబడినది – అనగా తిరిగి జన్మించినవారు. ఎవరైతే క్రైస్తవులు కాదో, ఎవరైతే తిరిగి జన్మించ లేదో వారికి నిత్యజీవం యొక్క నిశ్చయత లేదు.

(2) *యేసే క్రీస్తయి ఉన్నాడని, దేవుని కుమారుడని* (1 యోహాను 5:5, 9, 10, 11, 12, 13,[6] 20)[7] *అంగీకరించువారు మాత్రమే రక్షణ నిశ్చయతగలవారు* (1 యోహాను 5:1). యోహాను కాలములో జీవించినవారికి, ఈ సిద్ధాంతమంతయు అబద్ధ బోధకులు బోధించారేమో అన్నట్లు భావించబడింది. అందువల్ల వారికి నిత్యజీవం అనుగ్రహించబడలేదు. ఈ రోజున, యేసును తిరస్కరించేవారిలో, ఆయనయందు నమ్మికలేనివారిలో నిత్యజీవం యొక్క నిరీక్షణ లేదు.

(3) *ఎవరైతే దేవుని ప్రేమిస్తున్నారో వారు నిత్యజీవ నిరీక్షణ గలవారైవున్నారు* (5:2, 3). క్రైస్తవులు దేవుని ప్రేమించాలి, ఆయన పిల్లలను ప్రేమించాలి, మరియు ఆయన ఆజ్ఞలను గైకొనాలి. ఎవరైతే దేవున్ని ప్రేమించరో వారు ఆయనకు విధేయత చూపరు లేదా దేవుని పిల్లలను ప్రేమింపరు. అందుచేత వారు నిత్యజీవానికి నిరీక్షణలేని స్థితిలో జీవిస్తారు.

(4) *ఎవరైతే ఈ నిత్యజీవ నిశ్చయతతో వుంటారో వారు దేవుని పిల్లలను ప్రేమించు వారుగా వుంటారు* (5:1). తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు (1 యోహాను 4:20). వాస్తవానికి, మనం మన సహోదరులను "క్రియతోను, సత్యముతోను" ప్రేమించినప్పుడు మనం "సత్య సంబంధులమని" ఎరుగుదుము మరియు మన హృదయాలు నిశ్చయతను కల్గివున్నాయి (1 యోహాను 3:18, 19). ఏది

ఏమైనప్పటికిని, "కొన్ని సార్లు మన హృదయము మనలను నిందించినప్పటికిని" – లేదా మనకై మనం నిరుత్సాహపడుతూ మనకు అసలు రక్షణవున్నాదా అని ఆశ్చర్యపడుతుండగా – "దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు" (3:20). అనేక సార్లు మనలో నిరుత్సాహ నిస్పృహలు ఎదురైనప్పటికి అది మనం మన రక్షణ నిశ్చయతను పోగొట్టుకున్నామన్న పరిస్థితి కానే కాదు. మనం మనవలన అయినంతమట్టుకు దేవుని చిత్తాన్ని నేరవేర్చుచున్నట్లైతే మనం అపనమ్మికకు గురైనప్పటికి దేవుడు మాత్రం మనం రక్షించబడిన బిడ్డలమని తప్పక ఎరిగివుంటాడు సుమా!

(5) *ఎవరైతే నిత్యజీవ నిశ్చయత కల్గి వుంటారో వారు దేవుని ఆజ్ఞలను శిరస్సా వహిస్తారు* (1 యోహాను 5:2, 3). మనం దేవుని ప్రేమిస్తున్నామంటూ చెప్పుకొంటూ ఆయన ఆజ్ఞలను ఉల్లంఘించలేము (యోహాను 14:15 చూడు). యోహాను ఈ విధముగా ఆదరణ మాటలు అంటున్నాడు: "ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" (5:3బి). దేవుడు మనకు నష్టం కల్గించే దాన్ని లేదా మనకు అసాధ్యమైనదాన్ని చేయుమని ఎన్నటికి అడుగడు ఎప్పుడైతే మనము సంపూర్తిగా ఆయన హస్తల్లో పడతామో అప్పుడు "... ఆయన ఆజ్ఞలు భారమైనవి కావని మనం గ్రహించగలం." దానికి మారుగా, ఆయన చిత్తమే మన ఆనందమైవున్నది.

ఏ యే ఆజ్ఞలు మనము ఆచరించాలి? మనము కేవలం "విశ్వాసం వల్లనే" రక్షింపబడలేదు కాని మన విశ్వాసం మనలను దేవుని చిత్తం నెరవేర్చటానికి నడిపించింది కాబట్టి రక్షించబడి నాము. అందువల్ల మనకు వర్తించే ప్రతి ఆజ్ఞకు విధేయత చూపవలసివున్నది.

(6) *ఎవరైతే నిత్యజీవ నిశ్చయత కల్గివున్నారో వారు పాపములో కొనసాగరు* (5:18). *క్రైస్తవులు పాపంచేయరు అని యోహాను చెప్పడంలేదు* (1 యోహాను 1:7–10), కాని క్రైస్తవులు అలవాటుగా పాపము చేయరు; ఎవరైతే దేవుని ప్రేమిస్తారో వారు పాపములో కొనసాగరు. నమ్మకమైన క్రైస్తవుల జీవితాలు నీతి నియమాలకు కట్టుబడివుంటాయి. అతడు గాని ఆమెగాని తరుచుగా పడిపోయినట్లైతే వారు దాన్ని అలాగే అలవాటు చేసుకుంటూ పాపములో కొనసాగరు. అంటే దాని అర్థమేమిటి, ఒక క్రైస్తవుడు బహిరంగంగా తిరుగుబాటు తనంతో పాపము చేస్తుంటే 1 యోహాను 5:13నుండి ఆదరణ పొందలేడు. మరియు నిత్యజీవ నిశ్చయత గలవారి గుంపులో ఒకనిగా ఆనందించలేడు.

(7) *ఎవరికైతే ఈ నిత్యజీవ నిశ్చయత వుందంటూ భావిస్తారో వారి ప్రార్థనలు మాత్రమే ఆలకించబడతాయి.* ఇక్కడ చెప్పబడిన సత్యము ఇంతకుముందు చెప్పబడిన లక్షణాలకు విరుద్ధంగా ఉన్నది. అయినప్పటికి 1 యోహాను 5వ అధ్యాయంలో దీనిని చేర్చటానికి సరైనదిగా భావించాడు. అతని ప్రమాణ పూర్వక కథనం ఎంతో నిశ్చయతతో కూడుకొనివున్నది:

> ఆయననుబట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనమెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము (1 యోహాను 5:14, 15).

దేవుడు ప్రార్థనను ఆలకిస్తూ దానికి జవాబు ఇస్తాడని మనం నమ్మవలసివున్నది.[8] అదే సమయంలో దేవుడు మన విన్నపాలు ఆలకిస్తాడని "ఆయన ఇష్టానుసారంగా మనం ఏది అడిగినప్పటికి ఆయన వింటాడని గ్రహించగల్గాలి." మనము యేసు చూపిన మాదిరిని

నిత్యం అనుసరించి మనం నిత్యం ప్రార్థించాలని యేసు చెప్పాడు: "నీ చిత్తమే సిద్ధించు గాక" అని ప్రార్థించాలి (మత్తయి 26:42; 6:10 చూడు).

జవాబులు వచ్చే ప్రార్థనా వాగ్దానం పట్టుకొని పాపం చేసే వారి కొరకు మనం ప్రార్థించాలని యోహాను తెలియజేస్తున్నాడు. మనం ప్రార్థిస్తే ఆ ప్రార్థన శక్తి వంతముగా పాపములోవున్న మన సహోదరునికి ఎంతో మేలు చేస్తాయి అన్న నిశ్చయత మనకున్నది (1 యోహాను 5:16ఎ). అంతేకాక, "మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదై యుండును" (యాకోబు 5:16) అని క్రైస్తవులు ఉపదేశించబడిరి.

ఏది ఎలావున్నా మనము "మరణకరమైన పాపం" చేసే వ్యక్తి కోసం ప్రార్థించనవసరం లేదు అంటూ యోహాను అంటూన్నాడు – అనగా మరణానికి దారి తీసే వ్యక్తి కోసం అని అర్థం ఎందుచేతనంటే ఒక సహోదరుడు గాని ఒక సహోదరి గాని హృదయాన్ని కఠిన పరుచుకొని పాశ్చాత్తాపపడని విధముగా పాపం చేస్తున్నట్టయితే అలాంటి వారికొరకు మనము ప్రార్థన చేయకూడదు అని ఆజ్ఞాపిస్తున్నాడు. మనము ఒక వేళ ప్రార్థన చేస్తాము అని అంటే ఆయన వద్దు అని అనటం లేదు కాని ఆ ప్రార్థన వలన ఎలాంటి మేలు గాని మంచి గాని జరుగదని అతడు సూచిస్తున్నాడు.

(8) *నిత్యజీవం ఉన్నది అంటూ నిశ్చయతతో జీవించేవారు విగ్రహారాధనకు దూరంగా వుంటారు.* ఈ చివరి వచనంలో 1 యోహాను సందర్భ సహితంగా చెప్పలేదు అన్నట్లు అనిపిస్తుంది. ఎందుచేతనంటే,[9] గతంలో తన పత్రికలో ఈ విగ్రహారాధన గురించి అతను ఏమియు ప్రస్తావించలేదు కాబట్టి తన పాఠకులను ఈ విగ్రహారాధన గురించి ఎంతో గట్టిగా హెచ్చరిస్తున్నాడు: "చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి" (1 యోహాను 5:21). ఇక్కడ యోహాను విగ్రహాల గురించిన అంశాన్ని ప్రస్తావిస్తున్నాడంటే బహుశ ఆయన "నిజమైన దేవుని" గురించి వ్యక్తం చేస్తున్నాడు,

> మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని యెరుగుదము. మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తునందున్నవారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు (1 యోహాను 5:20).

యోహాను అబద్ధ బోధకులను వారి బోధనలను అంగీకరించవద్దంటూ హెచ్చరిక చేశాడు. బహుశ వేషదారులైన వారికున్న యేసును గురించిన మతవిరోధ భావమును ఆయా దేవుళ్ళను ఆరాధించుటతో సమానమని యోహాను తన పాఠకులను హెచ్చరించాడు.[10] విగ్రహారాధన – అనగా నిజమైన దేవున్ని నిరాకరించినట్లే అవుతుంది – అంతకన్నా మరో పాపం ఏమిలేదు. యోహాను తన పత్రికను ఇలాంటి గట్టి హెచ్చరికతో ముగిస్తున్నాడు.

విగ్రహారాధనను గూర్చినటువంటి హెచ్చరిక ఈ దినాలలో మనకు సరిపోయినట్లు వున్నది. మనం కూడా విగ్రహారాధన అనే తప్పులో పడివుండే అవకాశం వుండి వుండవచ్చు. ఒకవేళ గనుక మనం యేసును తక్కువ చూపు చూచి వుంటే మనము దేవునికి చెందవలసిన ఘనతను ఆపాధించనందువల్ల విగ్రహారాధన అనే పాపములో పడినవారమవుతాము. మనం దేవుని స్థానంలో వేరేదాన్ని వుంచినట్టయితే విగ్రహారాధన చేసిన వారమవుతాము. అది

రాను రాను మనలను విగ్రహారాధికులుగా మార్చి పాపములోనికి దించుతుంది. ఒక వ్యక్తి తనకు తెలియకుండానే తన కుటుంబాన్ని దేవుని కంటే ఎక్కువగా ప్రేమించినట్లైతే లేదా అతన్ని వాణిజ్యం అతని పని దేవునికంటే ఎక్కువగా భావించినట్లైతే లేదా అతని అలవాట్లు అతని వినోదాలు దేవుని కంటే ఎక్కువగా వుంటే ప్రమాదకరమైన స్థితిలోనికి జారే అవకాశం వుంది. ఒక వ్యక్తి తన విజయాన్ని, తన వైబోగాన్ని, తన ధనాన్ని, తన విద్యను దేవుని కంటే ఎక్కువగా ఆరాధిస్తున్నట్లయితే అది ఎంతో విషాదకరం.[11] తన పాపముకోసం సైతానును ఆరాధించటానికి మనస్సు కల్గి పూర్తిగా దేవున్ని వదలి పెట్టుటకు యిష్టపడతాడు. ఎవరైతే రక్షణ నిత్యజీవం యొక్క నిశ్చయత కల్గివున్నారో వారు ఈ విగ్రహారాధనకి దూరంగా వున్నవారే అన్నది నిగూఢ సత్యం.

## ముగింపు

గతంలో, ఏదికూడ తెలుసుకోకుండ వుండడం ఎంతో ఆవేదనకరమైందో మనం గ్రహించాము. దేవునికి స్తోత్రములు. క్రైస్తవులముగా – అలాంటి సమస్య లేదంటూ – 1 యోహానులో చెప్పబడింది. మనం ఎరుగవలసినది ఎంతో ఉంది. మనం నిత్య జీవం కలిగియున్నాము మరియు దాన్ని ఎల్లప్పుడు అనుభవిస్తామనేది కూడ వాస్తవం!

ఏదిఎలావున్నా, మనము నిత్యజీవం అనునటువంటి నిశ్చయత గల వ్యక్తుల జాబితాలో చేరటానికి ఎంతో ఆతృత పడాలి. ఒక వార్త పత్రికలో వాషింగ్ టన్ డిసి లో జరిగిన భయంకరమైన నేరం గురించి పెద్ద పెద్ద అక్షరాలలో వ్రాయబడింది. "ఏమి జరిగిందో ఎవరికి తెలుసు? అన్న ప్రశ్న కనిపించింది. ఈ యొక్క వార్తకు ఒక చట్టాన్ని నిర్మించు వ్యక్తి తనతోటి పనివారి యొక్క చెడ్డ కార్యాల గురించి మాట్లాడుచున్నట్లుంది. కాని ఏదో స్పష్టంగా తెలియడంలేదు, అయితే అతని యొక్క తోటి పనివారి పాపములో పాలుపంపులు కల్గివున్నాడని వ్యక్తం చేస్తుంది.

"ఏమిటో, ఎప్పుడో, ఎవరికి తెలుసు" అనే ప్రశ్న నిత్యజీవమును గూర్చిన నిరీక్షణ తెలుసుకొనుటకు ఎంతో మంచి ప్రశ్నయైయున్నది. యోహాను దినాల్లో వారందరికి నిత్యజీవంవున్న సంగతి అతనికి/ఆమెకు ఏమి తెలుసు? అయన ఎప్పుడు తెలుసుకొనగలడు?

దీనిని అర్థం చేసుకో: ఎంతో నమ్మకమైన దేవుని బిడ్డ మాత్రమే తనకు నిత్యజీవం వున్నదని గ్రహించగలడు. ఒక వ్యక్తిలో ఇలాంటి నిశ్చయత ఎప్పుడు కలిగివుండగలడంటే, అతడు క్రైస్తవుడైన తరువాత మాత్రమే. అంటే అతడు లేక ఆమె క్రీస్తునందు విశ్వాసముంచి, తన పాపముల విషయమై మారుమనస్సు పొంది, తన విశ్వాసాన్ని ఒప్పుకొని, క్రీస్తులోనికి బాప్తిస్మం పొందిన తరువాతనే ఈ అనుభవములోనికి అంచెలంచెలుగా రానట్లయితే నీకు నిత్యజీవమున్నదని వాస్తవంగా తెలుసుకొనలేవు సుమా! వాస్తవానికి, నీవు నిత్య జీవం కల్గియుండలేదని ఎరుగుదువు!

దీనికితోడు, ఒక క్రైస్తవుడు తను చేయగల్గిన మంచిని బాగాచేస్తున్నప్పుడే ఈ విధమైన జ్ఞానాన్ని కలిగి యుండగలడు, మీరు అలా చేయనట్లయితే నీకు నిత్యజీవం ఉన్నట్లు కనుగొనలేవు. యిక నీవు నిత్యజీవము నీకు లేని నిశ్చయతను కూడా యిట్టే గ్రహించగలవు సుమా!

"ఏమిటో, ఎప్పుడో ఎవరికి తెలుసు?" నీవు క్రైస్తవుడుగా ఎప్పుడైనావో అప్పుడే నీవు, నీకు నిత్యజీవం వున్నదని గ్రహించగలవు! ఇప్పటికి అది నీలో వున్నదని నీవు తెల్సుకొనియున్నావా?

లేదా నీలోని తిరుగుబాటు స్వభావం వలన ఆశ్చర్యంవల్ల ఏదో పట్టిపట్టనట్లున్న స్వభావం ద్వారా పోగొట్టుకున్నావా? నీవు గనుక నీ పాపాల విషయమై మారుమనస్సు పొందియునట్లయితే నీకు మరలా ఆ నిశ్చయత రాగలదు (అపోస్తలుల కార్యములు 8:22), నీ పాపాలను ఒప్పుకో (1 యోహాను 1:9), మరియు క్షమాపనకై ప్రార్థించు (లూకా 11:4ఎ; 1 యోహాను 5:16 చూడు).

---

సూచనలు

[1]"నిత్య జీవాన్ని" గూర్చి యోహానుకున్న ఆసక్తి ఈ పత్రిక అంతటిలో కనబడుతుంది. "నిత్య జీవం" యేసేనని యోహాను స్పష్టం చేశాడు (1:2). అందుకు అతడు యిలా అంటున్నాడు, "దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును" (2:17). మరియు మనకు "నిత్య జీవం" దేవుని వాగ్దానమై ఉంది (2:25). "ఏ నరహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు" (3:15) అని హెచ్చరించాడు. "దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారునియందున్నది" (5:11) అని ప్రకటించాడు. చిట్టచివరిగా, "ఆయన కుమారుడైన యేసు క్రీస్తును" "నిజమైన దేవుడని మరియు నిత్యజీవమని" యోహాను చెబుతున్నాడు (5:20). [2]గలతీయులకు 5:4; హెబ్రీయులకు 6:4–6; 1 కొరింథీయులకు 10:12; యాకోబు 5:19, 20 చూడు. [3]మనం నమ్మకమైన క్రైస్తవులుగా జీవిస్తున్నట్టయితే దేవుని పిల్లలుగా ఆదరణతో జీవించగలమని వివరంగా చెప్పినాడు (2:29; 3:6; 3:15; 3:19; 5:2; 5:18 చూడు). [4]యోహాను "నిత్యజీవం" అను పదమును విశ్వాసులు కలిగి ఉన్న నిత్యమైన జీవితాన్ని గురించి కాక జీవితము యొక్క గుణలక్షణాలను గురించి సూచిస్తుందని J. W. Roberts అన్నాడు. దేవుని జీవితముతో సంబంధముగల దైవికమైన నూతన జీవితమును విశ్వాసులు కలిగియున్నారు (2 పేతురు 1:4). (J. W. Roberts, *The Letters of John,* The Living Word Commentary [Austin, Tex.: R. B. Sweet Co., 1968], 27.) దీనికి భిన్నంగా క్రైస్తవులు యిప్పుడు నిత్య జీవమును కలిగియుండలేదు గాని నిత్య జీవమును గూర్చిన వాగ్దానం కలిగియున్నారని Dub McClish వాదించాడు. (Dub McClish, "Eternal Life Is in the Son," *Denton Lectures* [1987], 246-47.) [5]1 యోహాను 1:1–4 ఈ పత్రికకు "ఉపోద్ఘతం లేక ముందు మాటగా" నిలిస్తే, 1 యోహాను 5:18–21 దానికి ముగింపు మాటగా నిలుస్తుంది. ఈ వాక్యభాగం ఈ పత్రిక అంతటికి సంక్షిప్త వివరణగా నిలుస్తుంది. దాంట్లో క్రైస్తవులు తెలుసుకోగల కొన్ని విషయాలను తెల్పుచున్నది (1) దేవుని పిల్లలు పాపంలో కొనసాగలేరు (18 వచనం), (2) వారికి దేవునితో సహవాసము కలదు (19 వచనం), మరియు (3) యేసు దేవుని కుమారుడైయున్నాడు (20 వచనం). [6]13వ వచనంలో యోహాను "తన సామాన్య పత్రికలను, పాఠకులకు వారు కల్గియున్నదానిని గురించి నిశ్చయపరచుటకు ఉద్దేశించి వ్రాసాడు" (W. E. Vine, *The Epistles of John: Light, Love, Live* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1970], 102.) ఆయన సువార్తలను తన పాఠకులు నమ్మి నిత్య జీవం పొందునట్లు వ్రాయగా; వారు నిత్య జీవం కలిగియున్నారని ఎరుగునట్లు పత్రికను వ్రాసాడు. [7]"నమ్ము ప్రతివాడు" (NIV) అనేది విశ్వాసములో కొనసాగుటను సూచిస్తుంది. (Stephen S. Smalley, *1, 2, 3 John,* Word Biblical Commentary [Waco, Tex.: Word Books, 1984], 266.) [8]మత్తయి 7:7–11తో పోల్చి చూడు. [9]ఈ పత్రిక చివరిలో విగ్రహారాధన గురించి మొట్టమొదటిసారిగా ప్రస్తావించడం ఎంతోఆశ్చర్యంగానే ఉన్నది, ఎందుచేతనంటే ఈ పత్రికలో ఒక్క విషయం మరలా చెప్పబడింది కాబట్టి, ఒకే ఒక తలంపు మరలా మరలా తెలియజేయపడుతుంది. అది కొంత వింతగానే ఉంటుంది. ఎందుకంటె అతని రచనా విధానానికి యిది వ్యతిరేకంగా వుంది కాబట్టి. ఒక వాస్తవమేమంటే అతడు విగ్రహారాధన అనే అంశాన్ని ఖచ్చితంగా చెప్పాలి అనుకున్నాడు కాని పత్రికలోని చివరి వాక్యం వచ్చేవరకు ఆగినాడు. [10]యితర వివరాలు సాధ్యమే. మూడు వివరాలతో కలిపి Morris Womack ఒక సాధ్యమైన వివరణను యిచ్చాడు: "యోహాను మనలను విగ్రహారాధననుండి దూరంచేస్తున్నాడని కొందరు అంటున్నారు. మరి కొందరు అతని కాలంలోని అబద్ధ బోధకులు కల్పించిన నిజముకాని ప్రతిమలను సూచిస్తున్నాయని అన్నారు. మూడవ కోవకు చెందినవారు, ఎఫెస్సీ పట్టణములో ఉన్న మత సంబంధమైన స్థితిని సూచిస్తున్నాడని అన్నారు. నాల్గవ గుంపువారు, దేవునికి మానవునికి మధ్య వచ్చే దేనినైనా సూచించియుండవచ్చునని అంటారు" (Morris Womack, "Keep Yourself from Idols," *Truth for Today* 6 [November 1985]: 21-22). యేసును గురించిన మత విరోధమైన భావాలను విగ్రహారాధనతో పోల్చిన వారిలో Thomas F. Johnson ఒకరు. Thomas F. Johnson, *1, 2, and 3 John,* New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1993), 141 and John R. W. Stott, *The Epistles of John,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 197.

[11]Womack, 22-23.